జై శ్రీ కృష్ణ

కనులపండువగా నిషాన్ యాత్ర





కాచిగూడ: ఆధ్యాత్మిక వాతవారణం వెల్లివిరిసింది. వందలాది భక్తులు శ్యామ్‌బాబా జన్మదిన వేడుకల్లో పాల్గొని తరించిపోయారు. జై శ్రీ కృష్ణ... జై శ్యామ్‌బాబాకి జై అంటూ భక్తులు నినదించారు. కాచిగూడలోని వీరన్నగుట్ట దేవాలయ పరిసరాలు మంగళ వారం శ్రీకృష్ణుడి నామస్మరణతో మార్మోగాయి. శ్యామ్‌బాబా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున నిషాన్ యాత్ర నిర్వహించారు. తెల్లవా రుజాము నుంచే శ్యామ్‌బాబా భక్తులు స్వామివారి కీర్తనలు పాడుకుంటూ కాషాయ, పసుపుపచ్చని జెండాలు చేతపట్టుకుని ఆల యానికి చేరుకున్నారు. చార్మినార్, మలక్‌పేట్, ఇసామియాబజార్, రామంతపూర్, సికింద్రా బాద్ ప్రాంతాల నుంచి భక్తులు నిషాన్ యాత్ర నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోనే ప్రసద్ధి చెందిన శ్యామ్‌బాబా ఆలయానికి వేలాది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకున్నారు.

నేడు ఆధ్యాత్మిక ప్రవచనాలు..

శ్యామ్‌బాబా జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం పలు ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు పండితులు తెలిపారు. అదే విధంగా ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్ర మాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం అన్న దాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని వారి కృ పకు పాత్రులు కావాలన్నారు.



ఓం నమః శివాయ

వైభవంగా ఆలంపూరం జోగులాంబ కల్యాణోత్సవం



కవాడిగూడ: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఎన్ టీఆర్ స్టేడియంలో భక్తిటీవీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న కోటి దీపోత్సవం 4వ రోజుకు చేరుకుంది. మంగళవారం అత్యంత వైభవంగా ఆలంపూరం జోగులాంబ కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం కంచి కామాక్షి శృంగేరి శారదాంబిక అమ్మ వార్లకు కోటి పసుపు కొమ్ముల సుమంగళి పూజ నిర్వ హించారు. అనంతరం భక్తుల సదర్శనార్థం గజ వాహనంపై ఆదిదంపతుల ఊరేగింపు నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తుల నీరాజనాలు అంబరా న్నంటాయి. గుజరాత్‌శాంతి మందిరం శ్రీనిత్యానం ద మహామండలేశ్వర్ స్వామి, ఆర్షవిద్యా గురుకులం శ్రీసర్వవిధానంద సరస్వతిస్వామి ఆశీర్వాచనాలు అందజేశారు. డాక్టర్ మల్లాప్రగడ శ్రీమన్నారాయణ ప్రవచనం వినిపించారు. ఈ సందర్భంగా ప్రదర్శిం చిన అపూర్వ భారతీయ నృత్యరీతులు భక్తులను విశే షంగా ఆకట్టుకున్నాయి.





వాటర్.. లోప్రెషర్

కాచిగూడ డివిజన్‌లో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కాచిగూడ: తాగునీటి లోప్రెషర్ సమస్యతో డివి జన్‌లోని కుద్బిగూడ, చెప్పల్‌బజార్, మోతీమా ర్కెట్, నింబోలిఅడ్డ తదితర ప్రాంతాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్ అన్నారు. మంగళవారం జలమండలి అధికారులు, సిబ్బం దితో మంచినీటి సమస్యపై ఆమె సమీక్షించారు. మంచినీటి సమస్య పరిష్కారానికి అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ భావన, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌యాదవ్, బీజేపీ నేతలు బి.భీమ్‌రాజ్, బల్వీర్, ఆర్.సంతోష, బాలప్రసాద్, లావణ్య, సారిక, తదితరులు పాల్గొన్నారు.



జలమండలి అధికారులకు లోప్రెషర్ సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్ కన్నె ఉమా

ఆరు గ్యారంటీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అధ్యక్షుడు రవికుమార్

కాచిగూడ: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా పాలనపై విజయోత్సవాలకంటే ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. ప్రజా విజయోత్సవాల సభల్లో ఆరు గ్యారంటీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన మంగళవారం ఒక ప్రక టనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమ వుతోందని అన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వికలాంగులు, వితంతువులకు పింఛన్లు పెంచు తామని మరిచిపోయిందన్నారు. పత్తి, వరి కొను గోలు కేంద్రాలు పెంచి తక్షణమే రైతులను ఆదు కోవాలని అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన మాదిరిగా సర్వే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ఠంగా ఈ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని కోరారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు విజ్ఞప్తి

కాచిగూడ: సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన ముదిరాజ్ లను బీసీ-ఏ జాబితాలో చేర్చాలని మన ముది రాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్‌ముదిరాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు మంగళవారం బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బి.వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు బీసీ (డీ)కేటగిరీలో ఉండటంతో అన్ని విధాలా వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్‌లను బీసి 'ఏ'గ్రూప్‌లో చేరుస్తూ అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం జీఓ.15 ఆధారంగా ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన జీఓ.15ను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ ప్రతినిధులు సలేంద్ర, శివయ్య, మద్దెల సం తోష్, రాస వెంకట్, ఈటల భద్రయ్య, పి.సుధా కర్, గొడుగు శ్రీనివాస్, వై.బలరాం, సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



చైర్మన్‌కు వినతి పత్రం అందజేస్తున్న మన ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు

కలుషిత నీటి సమస్య పరిష్కారానికి కృషి

అంబర్‌పేట: కలుషిత తాగునీటి సరఫరా నియం త్రణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డి తెలిపారు. బతుకమ్మ కుంట సాయి మధుర నగర్‌లో కలుషిత తాగునీరు సమస్య తలెత్తుతు న్నట్లు తెలుసుకున్న కార్పొరేటర్ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. సమస్యలు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత తాగునీటితో ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో జలమండలి అధికారులు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జలమండలి మేనేజర్ మాజీద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



సాయి మధురానగర్‌లో కలుషిత నీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పద్మ

సీవరేజ్ పైపులైన్ పనులు త్వరగా పూర్తిచేయాలి



అధికారులతో కలసి సీవరేజ్ పైపులైన్ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి: ఎస్‌బీహెచ్ కాలనీలో నూతనంగా రూ.31లక్షలతో చేపట్టిన సీవరేజ్ పైపులైన్ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఎస్‌బీహెచ్ కాలనీవాసులు, వాటర్ వార్క్స్ అధికారులతో కలసి ఆమె సందర్శించి పైపులైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా 450ఎంఎం డయా సీవరేజ్ పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్‌లో ఈ సమస్యలు పునరావృ తం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, నాయకులు శ్రీకాంత్, ఎం.ఉ మేష్, ఆకుల సురేందర్, సాయికుమార్ తదిత రులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కాచిగూడ: ఓ నిరుపేద యువతి వివాహా నికి తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆర్థిక చేయూతను అందించిం ది. ఈ మేరకు యువతి మేఘన కుటుంబ సభ్యులకు వివాహ ఖర్చుల నిమిత్తం మం గళవారం కాచిగూడలోని మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో కొంత నగ దును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు, మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌రావు, బాదె పద్మరావు, తోట శంకర్, పవన్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

వివేకనగర్‌లో కార్మికశాఖ అధికారి పూజలు



చిక్కడపల్లి: కార్తీకమాసాన్ని పురస్కరిం చుకుని వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్మికశాఖ అదనపు కమిషనర్ డా. గంగాధర్ పూజలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు.

వాహన పూజ కోసం వస్తే... బంగారు గొలుసు మాయం

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవా లయంలో వాహన పూజకు వచ్చిన ఓ మహిళ మెడలో నుంచి రెండు తులాల బం గారు గొలుసు చోరీకి గురైన ఘటన జూబ్లీ హిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే... బోరబండ అల్లాపూర్‌కు చెందిన నూక రవి పెద్దమ్మ గుడికి వాహన పూజ కోసం వచ్చాడు. వాహన పూజ అనంతరం బయటకు వచ్చి చూడగా ఆయన అత్త మెడలో ఉన్న బం గారు గొ లుసు కనిపించలేదు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రాజ్‌పుత్‌లు కలసికట్టుగా ఉండి ఆర్థికంగా ఎదగాలి



సాక్షి, సిటీబ్యూరో: అంబర్‌పేటలోని మహా రాణా ప్రతాప్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో దసరా సమ్మేళన్ నిర్వహించారు. ఈ కార్య క్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సిం గ్ (రాజ్‌ఠాకూర్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్‌పుత్‌లు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. మనం దరం కలసికట్టుగా ఉండి ఆర్థికంగా ఎదగా లన్నారు. అనంతరం బోర్డు ప్రతినిధులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందర్‌సింగ్, రాజ్‌కిశోర్‌సిం గ్, నరేందర్‌సింగ్, సాయినాథ్‌సింగ్, నర్సిం గ్, అర్జున్‌సింగ్, విపిన్ సింగ్, సచిన్‌సింగ్, మహేందర్‌సింగ్, దినేష్‌సింగ్, వికాస్‌సింగ్, మనోజ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



కుల గణనతోనే రాజకీయ రిజర్వేషన్లు దక్కుతాయి

జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమార స్వామి అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజ లందరూ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం వివిధ ప్రాంతాల్లో ఉన్నతాధికారులతో కలిసి ఆయన పర్యటించి కుటుంబ సర్వేను పర్యవేక్షిం చారు. అనంతరం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా జరుగుతున్న బీసీ కులగణన సర్వే బీసీల బతుకులు మారడానికి ఒక గొప్ప అవకాశమని అన్నారు. బీసీలు వివ రాలు ఇవ్వడానికి వెనుకడుగు వేయొద్దని కోరారు. అధికారులు అడిగిన వాటిలో వీలైనంత వరకు మీకు ఇష్టమైన సమాధానాలు ఇస్తే సరిపో తుందన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు తగ్గించడానికి కుటుంబ సర్వే కీలకం కానుంద న్నారు. కుల గణనతోనే రాజకీయ రిజర్వేషన్లు దక్కుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అధ్యక్షుడు రాజేష్ యాదవ్, అడ్వైజర్ రమణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సాయియా దవ్, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.



సర్వేలో ఉన్నతాధికారులతో కలిసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కుమారస్వామి

డిసెంబర్ 6 నుంచి పాదయాత్ర

కాచిగూడ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి అక్రమాలపై డిసెంబర్ 6వ తేదీ నుంచి తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపడు తున్నట్లు టీఆర్ఎస్ (డెమోక్రటిక్) పార్టీ అధ్య క్షుడు నరాల సత్యనారాయణ తెలిపారు. మంగళ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన పల్లెనిద్ర చేసి కేసీఆర్ అవినీతి అక్రమాలను వివరిస్తూ ప్రజలను చైతన్యవం తులను చేయనున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టులో, ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంలో, భూ బదలాయింపుల్లో వేలకోట్ల రూపాయల అవినీతి జరిగింది ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగితే లక్షల ఉద్యోగాలు అని చెప్పి మోసం చేశారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను నట్టేట ముంచడం జరిగిందన్నారు. ఆదివాసీలపై ఉక్కు పాదం మోపి, ఫారెస్ట్ అధికారులతో కలిసి వారిని, వారి పంటలను విధ్వంసం చేశారని అన్నారు. కేసీఆర్ అవినీతి అక్రమాలపైన చట్టప రంగా విచారణకు ఆదేశించాలని ఆయన ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు కంచెర్ల మంజుషా, సురేఖ, కొత్తపల్లి శారద, పోచబోయిన రేఖ, మంద లావణ్య, గద్దెల లక్ష్మీ, వల్లూరి శ్రీలత పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



అంబర్‌పేటలోని రేషన్ షాపు నం.680ను తనిఖీ చేసిన ఏఎస్‌వో దీప్తి

సర్కిల్-6 ఏఎస్‌వో దీప్తి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: రేషన్ సరుకుల సర ఫరాలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే చట్టప రమైన కేసులు నమోదు చేసి లైసెన్స్‌లను రద్దు చేస్తామని సర్కిల్-6 ఏఎస్‌వో దీప్తి హెచ్చరిం చారు. సర్కిల్-6 పరిధిలోని పలు షాపులను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అంబర్‌పేటలోని రేషన్ షాపు నం .680లో ఉండాల్సిన వాటికంటే 33కేజీల గోధు మలు, 45 కేజీల రైస్ ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపారు. సదరు రేషన్ డీలర్‌పై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. రేషన్ కార్డుల సంఖ్య ప్రకారం షాపులో ఎన్ని గోధుమలు, ఎన్ని బియ్యం ఉండాలో అంతే ఉండాలన్నారు. అం దులో ఏ మాత్రం తేడా వచ్చినా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా సరుకులను బ్లాక్‌మార్కెట్ తరలిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

శ్రీరామ్స్ ఐఏఎస్ నూతన శిక్షణా కేంద్రం ప్రారంభం

సాక్షి, సిటీబ్యూరో: నాలుగు దశాబ్దాల కాలం నుంచి విద్యారంగంలో సేవలందిస్తున్న శ్రీరామ్స్ ఐఏఎస్ నూతన శిక్షణా కేంద్రాన్ని మం గళవారం అశోక్‌నగర్‌లో ప్రారంభించింది. అను భవజ్ఞులైన యూపీఎస్సీ మెంటర్లతో ఫౌండేషన్ కోర్సు, యూపీఎస్సీ మెంటర్‌షిప్, టెస్ట్ సిరీస్, ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ టెస్ట్ సిరీస్ వంటి కోర్సు లను అందిస్తున్నామని అసోసియేట్ డైరెక్టర్ శ్రీరంగం తెలిపారు. సీటీఆర్ ఆధారిత బోధన విధానంతో ఉండే ఈ కోర్సులు ప్రతి విద్యార్థిని విజయవంతంగా పరీక్షకు సిద్ధం చేయడంలో సహాయపడతాయని చెప్పారు. తమ ట్యూటర్స్ ప్రతి విద్యార్థి విజయంపై శ్రద్ధ కనబరుస్తారని అడ్మినిస్ట్రేటివ్ హెడ్ దత్తసాయి తెలిపారు.



సంస్థాగతంగా బీజేపీని బలోపేతం చేయాలి

కాచిగూడ: సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేయాలని పార్టీ హైదరాబాద్ సెం ట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు పిలుపునిచ్చారు. మంగళవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో 'బీజేపీ సంస్థాగత ఎన్నికలు-2024'పై వర్క్‌షాపును నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బూత్‌స్థాయిలో బలమైన శక్తిగా అవతరిం చినప్పుడే ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని తెలి పారు. జిల్లా పార్టీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా శ్రీకాంత్ నియమితులైనట్లు ఆయన ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, ఆనంద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చం ద్రశేఖర్, శ్రీకాంత్, కన్నె ఉమా రమేష్‌యాదవ్, సి.నందకిషోర్ యాదవ్, కేశబోయిన శ్రీధర్ తది తరులు పాల్గొన్నారు.



బర్కత్‌పురలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్.గౌతంరావు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నాగేశ్వర్‌రావు తెలిపారు. ప్రీవెంటీవ్ మెడి సిన్ ఫీడర్ పరిధిలోని గౌరమ్మ గల్లీ, రాజీవ్‌గాంధీ నగర్ కమ్యూ నిటీ హాల్, సాయిబాబా కమాన్, సుందరయ్యవిజ్ఞానకేంద్రం, దుర్గామెస్, రెడ్డి కాలేజ్, రత్నా డిగ్రీ కాలేజ్ తదితర ప్రాంతాలలో 10గంటల నుంచి ఒంటిగంట వరకు..

- వైఎంసీఏ ఫీడర్ పరిధిలో నారాయణగూడ బ్లడ్‌బ్యాంక్, లింగం పల్లి, రాఘవేంద్రస్వామి టెంపుల్, నృపతుంగా కాలేజ్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

రేపు భక్తి సంగీత కచేరి

నల్లకుంట: శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న భక్తి సంగీత కార్యక్రమం ఉంటుందని అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సరూర్‌నగర్ శ్రీవేంకటేశ్వరకాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవా లయం ప్రాంగణంలో ఆరోజు సాయంత్రం 6గంటలకు భక్తి సం గీత కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సందర్భం గా ప్రముఖ సంగీత విద్వాంసుడు, ఆలిండియా రేడియో, టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి, వసుధా మూర్తి శిష్య బృం దంచే అన్నమయ్య కీర్తనలు, భక్తి గీతాల కచేరి ఉంటుందన్నారు.

గంగపుత్రులను అత్యంత వెనకబడిన జాబితాలో చేర్చాలి



పంజగుట్ట: గంగపుత్రులను అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలని తెలం గాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజేష్ ఖన్నా కోరారు. గంగపుత్రు లను ఎం.బీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ మంగ ళవారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 జులై 26వ తేదీన 36 కులాలను ఎం.బీసీ జాబి తాలో చేర్చిందని కానీ బీసీ ఎ (1) జాబితాలో ఉన్న గంగపుత్రు లను అత్యంత వెనకబడిన తరగతుల జాబితాలో చేర్చకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో గంగపుత్రులు కేవలం చేపల వేటనే వారి జీవనోపాధిగా జీవిస్తూ కడు పేదరికం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్షరాస్యత, ఆర్థిక, రాజకీయ, సామా జిక రంగాల్లో తీవ్ర వెనకబడి ఉన్నారని తెలిపారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలుగా ఉన్న గంగపుత్రులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అత్యంత వెనకబడిన కులాల జాబితాలో చేర్చాలని కోరారు. దీనికి స్పందించిన చైర్మన్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకువెళతానని చెప్పినట్లు తెలిపారు.

రైలులో నగలు, నగదు చోరీ ఘటనపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు

కాచిగూడ: రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి చేతికి ఉన్న బం గారు బ్రాస్‌లెట్ చోరీ ఘటనపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్, పద్మారావునగర్‌కు చెందిన సతీష్‌కుమార్ సోమవారం మన్మాడ్ నుంచి కాచిగూడకు అజంతా ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తున్నాడు. వడియారం రైల్వే స్టేషన్ వద్ద అతని చేతికి ఉన్న 15 గ్రాముల బ్రాస్‌లెట్ చోరీకి గురైంది. మంగళ వారం బాధితుడు కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

మరొకరి సెల్‌ఫోన్, నగదు బ్యాగు..

రైలులో సెల్‌ఫోన్, నగదు ఉన్న మహిళ చేతి బ్యాగు అపహరణకు గురైంది. వరంగల్‌కు చెందిన నాగరాజు తన భార్యతో కలిసి సోమవారం మన్మాడ్ జంక్షన్ నుంచి కాచిగూడకు అజంతా ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నాడు. మన్మాడ్ వద్ద రూ.10వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, బ్లూటూత్, గుర్తింపు కార్డులు ఉన్న చేతి బ్యాగు చోరీకి గురైంది. మంగళవారం బాధితుడి ఫిర్యాదు మేరకు జీరో ఎఫ్ఐ ఆర్ నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం మన్మాడ్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

కాచిగూడ: గుర్తుతెలియని ఓ వృద్ధుని మృతదేహం లభ్యమైన సం ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిం ది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కాచిగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వృద్ధుడు (70) మృతి చెంది ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.